RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 187 పేజీలు - 08 వెల - 02/- శుక్రవారం 30 మే 2025

## పాక్‌తో యుద్ధం అర్థాంతరంగా

# ఎందుకు ఆపారు

● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు ● యుద్ధం ఆపితు అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు ● గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు ● ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు ● జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**అక్షర వేదం/మేడ్చల్,మే29:** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్థాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలను కున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు వివరాలు 2లో

## గద్దర్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్



## ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

- రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ
- ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు
- ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**అక్షర వేదం/ఖమ్మం,మే29:** అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. వివరాలు 2లో



## నాజోలికి వస్తే బాగుండదు..

**- బిఆర్ఎస్‌కు కవిత వార్నింగ్**

**అక్షర వేదం/హైదరాబాద్,మే29:** ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు. వివరాలు 2లో

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**అక్షర వేదం/ఖమ్మం,మే29:** జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ము ఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు వివరాలు 2లో




## నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

- పదేళ్లలో కెసిఆర్ ముంచితే..పదినెల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్ఎస్ విలీనంపైతనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,మే29:** నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన వివరాలు 2లో

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,మే29:** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. వివరాలు 2లో

## నాజోలికి వస్తే బాగుండదు..

(మొదటి పేజీ తరువాయి)

లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు."కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పు కుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తు న్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేది... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఏ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్‌కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ పక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.

## ప్రతికూల వాతావరణం

### - ప్రధాని సిక్కిం పర్యటన రద్దు

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే29:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం పర్యటన రద్దయింది. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన సిక్కిం పర్యటన రద్దు అయింది. అయితే సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తన సందేశం వినిపించారు. రూ.750 కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. కాగా గురువారం నుంచి మూడు రోజుల పాటు- ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. 6 బహిరంగ సభలతో పాటు- రోడ్ షోలు నిర్వహించనున్నారు. సిక్కిం, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ లో ప్రధాని పర్యటించ నున్నారు. వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై తన సభల్లో ప్రధాని మోదీ ఫోకస్ చేయనున్నారు. ఈ క్రమంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈరోజు మోదీ సిక్కిం పర్యటన రద్దయింది. తర్వాత ఆయన రాష్ట్రాల పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు

(మొదటి పేజీ తరువాయి)

సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్‌ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# గద్దర్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్

**అక్షర వేదం/హైదరాబాద్,మే29:** గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా



ఉన్నాయి.ఉత్తమ చిత్రం - కల్కి, ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్, ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్, ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2), ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు), ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్), ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా), ఉత్తమ సంగీత దర్శకుడు - భీమ్స్ (రజాకార్), ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు, ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ గాయకుడు - సిద్ధ్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన), ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2), ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ), స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్), స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్), బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు), 2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు, బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్, నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు

## ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రక టించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వ లేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పార దర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు-గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమ స్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే29:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధ ర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటుంది.



## కర్నూల్-రాయచూరు అంతర్రాష్ట్ర రహదారి బాగోతం ... రాకపోకలకు అడ్డంకి

**గట్టు, మే 29 (అక్షర వేదం):** గట్టు మండలంలోని మిట్టదొడ్డి – బల్గెర గ్రామాల మధ్యగా వెళ్లే కర్నూల్–రాయచూరు అంతర్రాష్ట్ర రహదారి దారుణ స్థితికి చేరుకుంది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గడ్డ మట్టిలో మునిగిపోయిన రహదారిలో గురువారం నాడు రెండు లారీలు దిగబడడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెబుతున్నారు: “ఈ రహదారి విస్తరణ పనులు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించారు. కానీ ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్రతిసారి వర్షం పడితే ఇదే పరిస్థితి. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణం.”రహదారి మెరుగుపరిచే పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్న పరిస్థితిలో ప్రజలు భారీ అవరోధాలు ఎదుర్కొంటున్నారు.

## టాటా ఏసీని ఢీకొన్న లారీ..

**- తీవ్రంగా గాయపడ్డ మరిపెడ కృష్ణ క్లాత్ స్టోర్ రామకృష్ణ..**



**అక్షర వేదం/29 మహబూబాబాద్ జిల్లా:** మరిపెడ మండలం నేతావత్ తండా సమీపంలో టాటా ఏసీ ని ఢీకొన్న లారీ... తీవ్రంగా గాయపడ్డ మరిపెడ కృష్ణ క్లాత్ స్టోర్ రామకృష్ణ.., పరిస్థితి విషమం ఖమ్మం హాస్పిటల్ కు తరలింపు..

## జాతీయ రహదారిపై గుంతలను పూడ్చిన పోలీసులు



**అక్షర వేదం/కోరుట్ల మే 29:** జగిత్యాల ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద నివారణ చర్యలో భాగంగా జా తీయ రహదారి 63 పై ప్రమాదకరంగా మారిన గుంతల్ని గురువారం మెట్ పల్లి పోలీసులు పూడ్చివేశారు.మెట్ పల్లి అ నుబంధ గ్రామమైన ఆరపేట నుండి మె ట్ పల్లి డిపో సర్కిల్ వరకు ఇటీవల కురి సిన వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రమాదా లు జరుగుతున్న విషయాన్ని గమనించి న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పల్లి పోలీసులతో మాట్లాడి గుంతలు పూ డ్చాలని ఆదేశించగాగురువారం ఏఎస్పై పర్యవేక్షణ లో రోడ్డుపై గుంతల్ని పూడ్చి వేశారు.ప్రమాదాల నివారణకు పోలిసు లు చేసిన పనికి ప్రజలు, వాహనదారు లు పోలీసులను అభినందించారు.

## ఖనిలో కనువిందు చేస్తున్న మే పుష్పం..!

**అక్షర వేదం/గోదావరిఖని: మే 29:** భారతదేశంలో మే పుష్పం అని పిలిచే ఫుట్బాల్ లిల్లీ లేదా ఎర్రని బంతిలా ఆకట్టుకునేలా కనిపించే ఈ పుష్పాన్ని మే పుష్పం అంటారు. వేసవికాలంలో తీవ్ర ఎండల నేపథ్యం లేదా ఏప్రిల్, మే నెలలో వర్షాలు ప్రారంభానికి సూచికగా మే పుష్పం వికసిస్తుంది. గోదావరిఖని ఎల్బి నగర్, రాజీవ్ నగర్ లకు చెందిన పందిళ్ల స్వరూప–శ్యామ్ సుందర్, ఎదులాపురం నాగరాణీ–సుధీర్ బాబు లు ప్రకృతి ప్రేమికులు వారి నివాసంలో విభిన్న రకాల పూల మొక్కలు, పచ్చని చెట్లతో ప్రకృతి రమణీయంగా కనువిందు చేస్తుంది. రోహిణి కార్తె రావడం మే పుష్పం వికసించడంతో గురువారం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది.



## ఇండోర్ స్టేడియం వర్షపు నీటితో నిండిపోవడం క్రీడాకారుల అసంతృప్తి





**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధిమే 29:** జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు అందుబాటులో ఉన్న ఏకైక ఇండోర్ స్టేడియం ప్రస్తుతం వర్షాల ప్రభావంతో పూర్తిగా బురదమయమై, నీటితో నిండిపోయింది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వ్యాయామం, ప్రాక్టీస్, ఆటలతో సందడిగా కనిపించే ఈ ప్రదేశం ప్రస్తుతం వినియోగయోగ్యంగా లేకుండా పోయింది.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు స్టేడియంలో నీరు నిల్వవడం, అక్కడ మట్టిపెట్టలు పడిపోవడం వల్ల ఆటలే కాకుండా క్రీడాకారుల దైనందిన శారీరక శిక్షణకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఇలాంటి పరిస్థితులు వర్షాకాలం ప్రతీసారీ పునరావృతం కావడం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. పలు మార్లు అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల క్రీడాకారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో గద్వాల జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, తక్షణమే నీటి నిల్వల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు. క్రీడా అభివృద్ధికి ఇది చాలా కీలకమని వారు పేర్కొన్నారు

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలు అందుకున్న సిఓఈ విద్యార్థులు



దుర్గం చరణ్ తేతీగల ఆశ్రిత్ సెంట్రల్ యూనివర్సిటీ హర్యానాజ ఐఐటి మద్రాస్



దుర్గం చరణ్ తేజ ఐఐటి మద్రాస్

**అక్షర వేదం/మంచిర్యాల మే 29:** గత సంవత్సరం నీట్, జేఈఈ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ద్వారా దేశంలో ఆత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయలు, మెడికల్ కళాశాలలో సీట్లు సాధించి ఉన్నత విద్య విభాగంలో తీగల ఆశ్రిత్,దుర్గం చరణ్ తేజ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఖ్యాతిని దేశవ్యాప్తం చేసిన విద్యార్థులను రాష్ట్ర ముఖ్యమంత్రి,ఏనుమల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రతిభ పురస్కారాలను హైదరాబాద్ లోని బాబు జగ్జీవన్ రావు భవన్ లో ప్రదానం చేసి అభినందించారు.మంచిర్యాల జిల్లా నుండి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (సి ఓ ఈ) బెల్లంపల్లి విద్యార్థులు ఎంపికయ్యి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలను అందుకున్నారు.జెఈ ఈ ద్వారా తీగల ఆశ్రిత్ సెంట్రల్ యూనివర్సిటీ హర్యానా లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సిట్ సాధించగా,దుర్గం చరణ్ తేజ మద్రాస్ ఐఐటీలో బయోలజికల్ సైన్స్ విభాగంలో సిట్ సాధించి విద్యానభ్యసిస్తున్నారు.స్పోర్ట్స్ విభాగంలో పొట్ట లక్ష్మి నరసింహ అండర్ 14 బిక్సింగ్ లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్, సాధించి అర్హత సాధించారు. గురుకుల ప్రతిభ పురస్కారాలను అందుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రెడ్డి, కాళేశ్వరం జోనల్ అధికారి హెచ్.అరుణ కుమారి అభినందించారు.

## నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటుతో రైతుల్లో ఆనందోత్సాహాలు

**● తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి**



**అక్షర వేదం/కోరుట్ల మే 29:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి భవనం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు లను జారీ చేయడంతో పసుపు రైతుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతోందని తె లంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షు డు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపా రు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ని జామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మ పురి అరవింద్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని జాతీయ పసుపు బోర్డు ఏర్పాటును స్వ యంగా ప్రధాన మంత్రి మోడీ చే త ప్రకటన చేయించి మంజూరు చేయిం చడం హర్షించదగ్గ విషయమన్నారు. ప సుపు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ దా నికి ప్రత్యేకంగా కార్యాలయ భవనం లేక పోవడంతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమా ర్లు చేసిన విజ్ఞప్తి మేరకు సిఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిలు స్పందించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి భవనాన్ని కేటాయిస్తూ రా ష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చే యడం హర్షించదగ్గ విషయమనీ, జాతీ య పసుపు బోర్డు కార్యాలయ భవనం ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేసిన నిజా మాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్య క్షుడు శేర్ నర్సారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## టియుడబ్ల్యుజేహెచ్ 143 ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా బండారి శివ



**అక్షర వేదం/కోరుట్ల మే 29:** టి యు డబ్ల్యు జే హెచ్ 143 మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా బండారి సదాశివ కుమార్ నియామక మయ్యారు.ఈ ఎన్నిక తక్షణమే అమ ల్లోకి వస్తోందని ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షులు శికారి రా మకృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా (టీఈఎంజేయు) జిల్లా అధ్య క్షులు దొమ్మటి అంజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగుందుల గోపి గౌడ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ల క్కం మల్లేశ్ యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా శివ కుమార్ మా ట్లాడుతూ నాపై నమ్మ కంతో అప్ప జెప్పిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే హెచ్ 143 పట్టణ ప్రధాన కార్య దర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి హరీష్, నాయిని శ్రీనివాస్ గౌడ్ తది తరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఐటిసి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమం

**ఆదిలాబాద్, మే 29 (అక్షర వేదం) :** ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ దవలప్మెంట్ సహకారంతో ఐటిసి లిమిటెడ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను విజయవంతంగా ముగించింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ లీడ్ డాక్టర్. అగాథ బెట్సీ, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ దవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ శంతను శర్మ మాట్లాడుతూ అక్టోబర్ 2024లో ప్రారంభించ బడిన ఈ కార్యక్రమం అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధుల(ఐడీడీ)పై చైతన్యం కలిగించే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లోని 30 జిల్లాల్లో ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతులను గురించి ప్రచారం చేస్తోందన్నారు. కేవలం ఏడు నెలల స్వల్ప కాలంలో, కార్యక్రమం తన ప్రారంభపు లక్ష్యాన్ని అధిగమించిందని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, యుక్త వయస్సు బాలికలు, బాలురు సహా 7.5 లక్షల ప్రజల పై వినూత్నమైన, పెద్ద ఎత్తున ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా సానుకూలంగా ప్రభావం చూపించిందన్నారు. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు, అయోడిన్ ప్రయోజనాలు, ఇతర కీలకమైన సూక్ష్మ పోషకాలు, సమగ్రమైన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతుల గురించి విస్తృతంగా చైతన్యం కలిగించడానికి ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం రూపొందించ బడిందన్నారు. దీనిని అమలు చేయడంలో భాగంగా శాశ్వతంగా ప్రవర్తనలో మార్పు కలగడం, ఆరోగ్య ఫలితాల గురించి సమాజాలు బాధ్యతవహించడం నిర్ధారించడానికి ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన కలిగించడం, సాంస్కృతిక పరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణ, సామర్థ్య రూపకల్పనల మిశ్రమంతో దృఢంగా, పలు రకాల విధానాలతో రూపొందించ బడిందన్నారు. పాఠశాలల్లో 48 స్మార్ట్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 42 వాల్ పెయింటింగ్స్, విద్యార్థులతో కూడిన 67 పాఠశాల అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయని, పోషకాహారంపై డిజిటల్ అభ్యాసనలు ప్రారంభించ బడ్డాయన్నారు. 33 సమావేశాల్లో 5,462 మంది ఫ్రంట్ లైన్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడింది అన్నారు. అయోడిన్, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం గురించి ముందస్తుగా రికార్డ్ చేసిన ఆడియో సందేశాలు 48 వేల మందిలో వ్యాప్తి చేయబడగా, షార్ట్ టెక్స్ మెసేజ్లు 39 వేల మందికి పైగా ప్రజలకు పంపించబడ్డాయని చెప్పారు.


## చెరువులో మట్టి దళారులకు సిరుల పంట



**అక్షర వేదం/జైపూర్ మే 29:** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలం టేకుమట్ల గ్రామం ఎర్ర చెరువులో మట్టి తవ్వకాలు.అభివృద్ధి పేరుతో అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్న మట్టి దందా. రైతుల పంట పొలాలకు ఉచితంగా ఇవ్వాల్సిన మట్టిని పట్టణాలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు అధికారుల పర్యవేక్షణ లోపం అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా 5 కిలో మీటర్ల పరిధిలో పోయాల్సిన మట్టిని దూరప్రాంతాలకు తరలిస్తున్న వ్యాపారులు సమాచారం అందించిన పట్టించుకోని అధికారులు.రైతులకు అవసరం లేదు అని అంటేనే మంచిర్యాలకు తీసుకెళ్ళి అమ్ముకుంటున్నారు. అని అంటున్న అధికారులురైతు లకు మట్టి పోయాలి అంటే ఇరిగేషన్ అధికారుల అనుమతి, పట్టా పెపర్స్ అవసరం అంటున్న అదికారులు, సరే అలా అయిన పర్వాలేదు అని ఇరిగేషన్ అధికారి గారికి ఫోన్ చేసినా ఎత్తరు, కలవడానికి వెళ్లిన అందుబాటులో ఉండరూ మరి రైతుకు ఉపయోగం ఏం ఉంది.

## ఎంపీ అరవింద్ చొరవతో ఈ విద్యా సంవత్సరం నుండే నవోదయ తరగతులు ప్రారంభం

**● ఎంపీ అరవింద్‌కి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు**



To
The Principal
Jawahar Navodaya Vidyalaya
Dist: Karimnagar

Sub: Initiation of Land Process for Establishment of JNV, Jagtial

1. Permanent Site:
2. Temporary Accommodation:

You are instructed to:

Navodaya Vidyalaya Samiti

**అక్షర వేదం/కోరుట్ల మే 29:** నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ మరియు జగిత్యాల జి ల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యా లయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తె లిపిన సంగతి తెలిసిందే.కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్,ఎట్టి పరి స్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి త రగతులు ప్రారంభించాలని నవోదయ అ ధికారులను ఆదేశించారు.దీంట్లో భాగం గా విద్యాలయాల శాశ్వత మరియు తా త్కాలిక స్థలాలకు సంబంధించి అవస రమైన చర్యలు ప్రారంభించాలని నవోద య విద్యాలయ సమితి డిప్యూటీ కమి షనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు.జగిత్యా ల జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి కో రుట్ల మండలం శివారులో గల సర్వే నెం బర్ 923 లో మరియు తాత్కాలిక వస తి కొరకు కోరుట్ల ప ట్టణంలోని అల్లమ య్య గుట్టలో గల బీఎస్సీ హానర్స్ అగ్రి కల్చర్ కాలేజ్ మరియు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు.జిల్లా అధి కారులతో సమన్వయం చేసుకొని ఎలాం టి వివాదాలు లేని కోరుట్ల శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాల య సమితి పేరుపై బదలాయింపు చేసు కోవాలని సూచించారు.అదేవిధంగా శా శ్వత మరియు తాత్కాలిక భవనాల్లో రో డ్లు,నీరు విద్యుత్ మరియు టెలికమ్యూ నికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అం దుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కా లిక భ వనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితి పై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి (కరీం నగర్) ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.కాగా నవోదయ విద్యా సంస్థను మంజూరు చే యడంతో పాటు ఈ సంవత్సరం నుండే తర గతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడం పట్ల జిల్లా ప్రజలు ఎంపీ అరవింద్ కు ధన్యవాదాలు తెలియజేశా రు.

# మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

**● సిఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువజన నేతల విజ్ఞప్తి**



**అక్షర వేదం/కోరుట్ల మే 29:** తెలంగాణలో అత్యధిక జనాభా క లిగి ఉండి,ఎన్నికల ఫలితాలను ప్ర భావితం చేసే బలమైన శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గా నికి మంత్రివర్గంలో చోటు కల్పించ కపోవడం విచారకరమనీ,కావున తక్షణమే మున్నూరుకాపు సామా జిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబో యే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని జగిత్యాల జిల్లా ము న్నూరుకాపు యువజన నాయ కులు సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.మెట్ పల్లిలో గురువారం నాడు జిల్లా మున్నూరుకాపు యు వజన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ గతంలోని అన్ని ప్ర భుత్వాలు మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాయ నీ, ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మున్నూ రు కాపు సామాజిక వర్గానికి చెం దిన ప్రభుత్వ విప్,వేములవాడ శా సనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వ రలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని వారు కోరారు.రాష్ట్ర మంత్రివర్గంలో ము న్నూరు కాపులకు చోటు లేకపో వడం దురదృష్టకరమనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మున్నూరు కాపుల కృషి ఎంతో ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం లోని బిసి జనాభాలో అత్యధిక శాతం మంది ఉన్న మున్నూరు కా పు సామాజిక వర్గానికి చెందిన ప్ర భుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరిం చబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చో టు కల్పించాలనీ,నామినేటెడ్ పో స్టుల్లోనూ సముచిత స్థానం కల్పిం చి మున్నూరు కాపు సామాజిక వ ర్గానికి తగు న్యాయం చేకూర్చాలని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువజన నాయకులు సిఎం రేవం త్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావే శంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువత విభాగం జిల్లా అధ్య క్షుడు శేర్ నర్సారెడ్డి,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరె క్టర్ సంగు గంగాధర్, జిల్లా ము న్నూరుకాపు యువజన నాయ కులు బూరుగు గంగారెడ్డి పటేల్, బొడ్ల రాజేందర్,జెట్టి రూపేశ్ రాజు పటేల్, బొడ్ల రాహుల్, వొల్లాడపు లింబాద్రి, ఎశమేని గణేష్, కలాల రవి,వంగ రాజు, పుప్పాల రాజేం దర్ పటేల్,బెజ్జంకి నవీన్ , తదిత రులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందితో డీఎంహెచ్ఓ సమీక్ష సమావేశం

**● పీసీపీఎన్డీటీ చట్టంపై అవగాహన కల్పించాలి: డాక్టర్ ఎస్కే సిద్ధప్ప**




**అక్షర వేదం/గద్వాల్, మే 29:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం పీసీపీఎన్డీటీ చట్టం – 1994 (పీసీపీఎన్డీటీ చట్టం–1994) పై జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్కే సిద్ధప్ప అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భస్థ శిశుల లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఫీల్డ్ స్థాయిలో పనిచేసే అన్ని శాఖల అధికారులు మహిళలపై జరిగే ఆడబిడ్డ హత్యలను నిరోధించేందుకు చట్టపరమైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా: లింగ నిష్పత్తి క్షీణతను అరికట్టే దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.గర్భసంచనానికి వైద్యపరంగా ముగింపు చట్టం – 197 (అబార్షన్ చట్టం), పిల్లలపై లైంగిక దాడుల నుండి రక్షణ చట్టం –2012 చట్టంపై మహిళలకు, యువతకు సరైన అవగాహన కల్పించాలి.మానసిక ఒత్తిడిలో ఉన్న గర్భిణులు 14416 టోల్ ఫ్రీ నంబర్కి కాల్ చేయాలని ప్రచారం చేయాలి.గర్భధారణకు ముందు, గర్భంలో శిశు లింగ నిర్ధారణ నిరోధక చట్టం – 1994 చట్టానికి విరుద్ధంగా నడుచుకున్న వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.50,000 జరిమానా, బెయిల్ లభించని కేసుగా పరిగణించబడుతుందని హెచ్చరించారు.సమావేశంలో పాల్గొన్నవారు:డా. బి. దమయంతి (ప్రొఫెసర్, హెచ్ఓడీ), డా. జి. ప్రసూనా రాణి (మాతా శిశు సంరక్షణ అధికారి), తన్వీర్ రిజ్వానా (ఇమ్మ్యునైజేషన్ అధికారి), డా. జి. రాజు (జాతీయ వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ కేంద్రం / కార్యక్రమం ప్రోగ్రాం అధికారి), కే. మధుసూదన్ రెడ్డి (డిప్యూటీ డెమోగ్రాఫర్), పి. నరేంద్రబాబు , జి. నరసయ్య (హెల్త్ అసిస్టెంట్), బి. నర్సింహులు (చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), ఎం. జ్యోత్స్న (ఉమెన్ , చైల్డ్), ఎం. శోభారాణి (సఖి ), పరశురాముడు (ఎన్జీఓ ప్రతినిధి) తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్



**అక్షర వేదం/గద్వాల్, మే 29:** పొటర్ జల ప్రాజెక్ట్ కెనాల్ ఇన్ఫ్లో పెరుగుట వలన లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.అధిక వర్షాల కారణంగా, ధరూర్ మండలం పరివాహక ప్రాంతాల్లో ఎగువ ఆనకట్టల నుండి నీటి విడుదల పెరుగుతూ ఉంది. దీని వల్ల పొటర్ జల ప్రాజెక్ట్ ఆనకట్టలోకి ఇన్ఫ్లో గణనీయంగా పెరిగే అవకాశముంది. ఈ సాయంత్రం స్పిల్వే గేట్లు తెరవను న్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం 40,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నప్పటికీ, రేపటి వరకు ఇది సుమారు 1,00,000 క్యూసెక్కులకి పెరుగవచ్చు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భద్రత కోసం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాల్లో నివసించే ప్రజలను, నీటి మట్టం పెరుగుట వల్ల వచ్చే ప్రమాదాల నుంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వరద ప్రభావిత మండలాల్లోకి ప్రవేశించరాదు, ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు హెచ్చరించారు

# జూరాల ప్రాజెక్టునుండీ 10 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటి విడుదల

**● చేసినందున కృష్ణ నది తీరా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ● నది వరదల దృష్ట్యా పోలీస్ యంత్రాంగాన్నికి పలు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ**



**అక్షర వేదం/గద్వాల్, మే 29:** జూరాల ప్రాజెక్టునుండీ 10 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేసినందున కృష్ణ నది తీరా గ్రామాలు అయిన బిరెల్లి, తెలుగొనిపల్లి , ముక్కల పల్లి, ల, బస్సాపురం, బీచుపల్లి తో పాటు ఇతర నది తీరా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు.ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతున్నదనీ, ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వస్తుండడంతో జూరాల ప్రాజెక్టులో 10 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు శ్రీశైలం ప్రాజెక్టుకు వదలడం జరుగుతుందని కావున నది తీరా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపలు పట్టే వారు, పశువులు , గొర్రెల కాపరులు నదిలోకి వెళ్లవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.జూరాల ప్రాజెక్టు నుండి ఎక్కువ మొత్తంలో నీరు విడుదలవుతున్న దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులను తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండటం తో పాటు గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలకు తెలియజేయాలని ఆదేశించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# భారీ వాహనాలతో రాజావీధి మార్గం జామ్... ట్రాఫిక్ శాఖ వైఫల్యం



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి మే 29:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ముఖ్యమైన వ్యాపార మార్గంగా పేరుగాంచిన రాజావీధి మార్గంలో నేడు తీవ్రమైన ట్రాఫిక్ సమస్య తలెత్తింది. భారీ వాహనాలను పట్టణంలోకి రాకుండా నియంత్రించడంలో ట్రాఫిక్ శాఖ విఫలమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో వాణిజ్య సముదాయాలు అధికంగా ఉండటంతో కొనుగోలుదారులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. పక్కనే పార్కింగ్ లేకపోవడంతో వాహనదారులు రోడ్లపై వాహనాలు నిలిపేయడం, అదే మార్గం గుండా కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు, లారీలు అధికంగా సాగడం వల్ల పూర్తిగా ట్రాఫిక్ స్థంభించింది.ఒకటే వాహనానికి ఇబ్బంది తలెత్తినా గంటల తరబడి ట్రాఫిక్ క్లియర్ కావడం కష్టమే. ఇవాళ ఇదే దృశ్యం ప్రత్యక్షంగా కనిపించింది. పలువురు వాహనదారులు గగ్గోలు పెట్టిన పరిస్థితి నెలకొంది.పునఃఘటించకుండా చూసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ట్రాఫిక్ అధికారులను కోరుతున్నారు. నూతనంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు

# మీసేవ కేంద్రాలు సర్వీస్ చార్జీల నిబంధనలను పాటించాలి




**అక్షర వేదం/భూపాలపల్లి, మే 29 :** జిల్లా మండలలో మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా, తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ మిల్లర్లతో సమావేశం



**అక్షర వేదం/భూపాలపల్లి, మే 29 :**ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన ఛాంబర్లో పౌర సరఫరాలు, డిఎం, జిల్లాలోని అన్ని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాలలో నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు దాన్యం దిగుమతి కొరకు హమాలీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం స్వీకరించినట్లు మిల్లర్లు ఇవ్వాల్సిన అంగీకార పత్రాలను వెంటనే అందజేయాలని తెలిపారు. అధికారులు నిరంతరం మిల్లులు తనిఖీ చేస్తూ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారును ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**అక్షర వేదం/రాయికల్ మే 29:** రాయకల్ పట్టణంలోని ప్రగతి స్కూల్ సమీపంలో గల ప్రాంతానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు,వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 100కెవిఎ పంపిణీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తుమ్మల తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ టి.సింధూర్ శర్మ,సబ్ ఇంజినీర్లు సంతోష్,రాజు,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ జిల్లాకి కొత్త డిఆర్డిఓ భాధ్యతలు



**అక్షర వేదం/భూపాలపల్లి, మే 29 :**సిద్దిపేటలో అదనపు డిఆర్డిఓ గా పని చేస్తున్న బాలకృష్ణ, భూపాలపల్లి డిఆర్డిఓగా నియమితులయ్యారు. ఇక్కడ డిఆర్డిఓ గా పనిచేస్తున్న నరేష్ జగిత్యాల జడ్పి డిప్యూటీ, సీఈఓ గా బదిలీ అయ్యారు. నూతన డిఆర్డిఓ గా నియమితులైన బాలకృష్ణ బుధవారం, పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందచేశారు.

# వదువరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి



**అక్షర వేదం/సిరోంచ, మే 29 :** మహారాష్ట్ర సిరాంచలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మహదేవ్ పూర్ మాజీ సర్పంచ్, భీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీపతి బాపు కుమారుడు సుజిత్ వీణ వివాహ వేడుకల్లో నూతన వధూవరులను పాల్గొని ఆశీర్వదించిన మాజీ భూపాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు జక్కు శ్రీహర్షిణి రాకేష్ దంపతులు.

# ఈ శ్రమ్ పోర్టల్లో కార్మికుల నమోదు ప్రక్రియ

**అక్షర వేదం/మంథని:మే29:** మంథని పరిధిలో పనిచేసే కొరియర్,హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ,ఏసీ టెక్నీషియన్లు,గ్రాఫిక్ డిజైనర్స్, వీడియో ఎడిటర్స్ వృత్తిరీత్యా విధి నిర్వహణలో తదితర విధులు నిర్వహించే కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని మంథని సహాయ కార్మిక శాఖ అధికారి డీ.రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ అమోజన్, ఫ్లిప్ కార్ట్, జోమాటో,స్విగ్గీ వంటి సంస్థలలో పనిచేసే వారిని గిగ్ కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుందన్నారు. కార్మికులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ లైన్ నెంబర్ 14434 కు పోన్ చేసి పరిష్కరించుకోవాలని వారు తెలిపారు..





# ఇసుక క్వారీలలో నిర్వహణ అధికారులు విఫలం

**అక్షర వేదం/మంథని: మే29:** మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇసుక లారీ ప్రమాదానికి గురైంది. గురువారం రోజున సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రమాద సంఘటన స్థలం వద్ద గ్రామస్తులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ అడవిసోమన్ పల్లి క్వారీకి వెళ్లే ఇసుక లారీ దారితప్పి ఖమ్మంపల్లి ఇసుక క్వారీకి వెళ్లడం జరిగిందని, అక్కడ ఇసుక లోడ్ చేయకపోవడంతో తిరుగు ప్రయాణంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అధిక స్పీడుతో వెళ్లడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ప్రమాదం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జరిగిందని ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని లేకపోతే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగేదని అన్నారు. రాత్రి సమయంలో ఇసుక లారీలు నడపరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మంథని నియోజకవర్గంలో రాత్రి సమయంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుందని అన్నారు. లారీ డ్రైవర్లు మద్యం సేవించి అధిక లోడుతో అధిక వేగంతో నడపడం వల్ల ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇసుక లారీలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని మంథని నియోజకవర్గం లో విచ్చలవిడిగా ఇసుక మాఫియా కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ తో పాటు గ్రామస్తులు అడ్డూరి రాజయ్య, అడ్డూరి సంపత్, ముత్యాల దుర్గయ్య, రాజేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు..

# కరెంటు షాక్‌తో గృహిణి మృతి

**అక్షర వేదం/రామన్నపేట మే 29:** విద్యుత్ ఘాతంతో గృహిణి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని కురుమవాడలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం కురుమవాడకు చెందిన జూకంటి అనిత (30) రోజు మాదిరిగానే గురువారం ఉదయం తన ఇంట్లో ఉన్న నీటి సంపుకు ఉన్న విద్యుత్ మోటార్ ను ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు ఆరు సంవత్సరాలోపు, రెండు సంవత్సరాల వయసున్న ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆమె భర్త జూకంటి మహేష్ వ్యవసాయమే వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పిమల్లయ్య తెలిపారు.



# జిల్లాలో వర్షాలు, నకిలీ విత్తనాల నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్, మే 29:** జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఎస్పీ మాట్లాడుతూ వర్షాల ప్రభావం దృష్ట్యా, ఎక్కడైనా రోడ్లు పాడైతే, నీరు నిలిచిన చోట రోడ్డుప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హాట్‌స్పాట్‌ల్లో ఆర్ , బి శాఖతో సమన్వయం ద్వారా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటి ప్రయాణించే సందర్భంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్‌ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు షాపులు, గోదాములపై తనిఖీలు చేపట్టాలని, నాణ్యమైన విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో చట్టవిరుద్ధమైన పశువుల రవాణా జరగకుండా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోల్ట్ బృందాలు గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్



నిర్వహించాలని, ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ 100 లేదా స్థానిక విపిఓకి తెలియజేయాలన్నారు. హెచ్ ఆర్ ఎమ్ ఎస్ వ్యవస్థను ప్రతి సిబ్బంది వినియోగించాలని, సెలవులు, గ్రీవెన్స్, రివార్డులు, శిక్షలు మొదలైనవి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. సి సి టీ ఎన్ ఏస్ ద్వారా కేసుల వివరాలను అప్‌లోడ్ చేయడం, ప్రజావాణి ఫిర్యాదులపై చర్యల నివేదిక పంపించడం, లోక్ అదాలత్ కు సంబంధించిన ప్రచారం చేయడం వంటి అంశాలపై అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు – గ్యాంబ్లింగ్, గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిత్యం నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు మెగా వెహికల్ చెకింగ్, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును పూర్తిచేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలని, వారాంతం కోర్టు సమావేశాల్లో కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ మోగిలయ్య, ఆలంపూర్, గద్వాల్, శాంతినగర్ సీఐలు రవి బాబు, శ్రీనివాస్, టాటా బాబు, సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఐటీ, డీసీ ఆర్బి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ రైతులకు రైతు ఉత్పత్తిదారుల సంఘంలపై అవగాహన సదస్సు

**అక్షర వేదం/అయిజ 29:** అయిజ మండల రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు సందర్భంగా, రైతులకు రైతు ఉత్పత్తిదారుల సంఘంల ప్రాముఖ్యత వివరించబడింది. ఈ కార్యక్రమంలో బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు యస్. రామచంద్రారెడ్డి, అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి పాల్గొన్నారు. **కార్యక్రమంలో ముఖ్యాంశాలు:** కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ రైతు ఉత్పత్తిదారుల సంఘం యోజన కింద 2020లో రైతుల ఆదాయం పెంపొందించడానికి రైతు ఉత్పత్తిదారుల సంఘంలను ఏర్పాటు చేసింది. ఈ పథకం ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రైతులను సంఘాలుగా కలుపుతూ వారికి ఆర్థిక సహాయం అందించి వారి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యం. రైతు ఉత్పత్తిదారుల సంఘంలు వ్యవసాయ ఉత్పత్తులు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు అద్దెకు ఇవ్వడం, నిల్వ, రవాణా వంటి సేవలను వ్యవస్థపరంగా అందిస్తాయి. రైతుల సమస్యలను సామూహికంగా పరిష్కరించుకోవడానికి, వ్యవసాయ రంగంలో ఏర్పడుతున్న సమస్యలను ఎదుర్కొనేందుకు రైతు ఉత్పత్తిదారుల



సంఘంల నిర్మాణం అవసరం. రాష్ట్రంలో ప్రగతి: తెలంగాణలో 600, ఆంధ్రప్రదేశ్‌లో 600 రైతు ఉత్పత్తిదారుల సంఘంలు ఏర్పడినప్పటికీ, దేశవ్యాప్తంగా 10,000కు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘంలు ఉన్నట్లు పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు 4 ఎకరాల వరకు మామిడి, బత్తాయి మొక్కలను ఉచితంగా అందజేయడం జరుగుతుంది. **సుస్థిర వ్యవసాయం కోసం:** సెంట్రల్ సస్టైనబుల్ అగ్రికల్చర్ పిలుపునుబట్టి, అయిజ ప్రాంతంలో రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యత్వం కోసం 11 వందల రూపాయలతో నమోదు చేసుకోవచ్చని, భవిష్యత్తులో అవసరం లేకపోతే తిరిగి వసూలు చేసుకోవచ్చని తెలిపింది. పాల్గొన్న వారు: అయిజ రైతు ఉత్పత్తిదారుల సంఘం వినీత్, రంగు వెంకటేష్, లక్ష్మణ్ గౌడ్, రంగు కృష్ణ, కళ్యాణ్, నర్సింహులు, లాయర్ వెంకటేష్, రఘు, బీమేష్, నాగరాజు తదితరులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# ఇత్తేసి పొత్తు కూడిన కాంగ్రెస్ పాలన

- **షరతులు లేకుండా ఇంటి నిర్మాణం, యువ వికాసం అమలు చేయాలి**
- **లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర**
- **జెడ్పీ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**అక్షర వేదం/రాయికల్ మే 29:** తెలంగాణా ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీఅర్ఎస్ పట్టణ, మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వసంత గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టే విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంట కే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంట లో ఇల్లు కడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తధానుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణ బిల్లులను అప్పటి టీఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వంమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇత్తేసీ పొత్తు కూడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉందని



విమర్శించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు శిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు శిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూ ల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణలు అందించాలని వసంత గారూ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాణి సాయి కుమార్ ఉదయ శ్రీ మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా మాజీ ఎంపీటీసీ లు నాగరాజు రాజేందర్ గౌడ్ మాజీ కౌన్సిలర్ శ్రీరాముల సత్య నారాయణ మహేందర్ నాయకులు గంగారం ప్రశాంత్ రావు సోహెల్ శ్రీను గంగాధర్ రామచంద్రం నాయకులు పాల్గొన్నారు.

# సబండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సామాజికవేత్త సురవరం ప్రతాపరెడ్డి

- **ఎవరు చెయ్యలేని పనులు సాహిత్యం చేస్తుంది**
- **రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి**

**అక్షర వేదం/హైదరాబాద్:** సబండ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సామాజికవేత్త సురవరం ప్రతాపరెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి కొనియాడారు. ఎవరు చేయలేని పనులను సాహిత్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమి, గోలుకొండ సాహితీ కళా సమితి, తెలుగు భాషా చైతన్య సమితి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతి సభ హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి చిన్నారెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్



గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం స్వార్థంతో నిండిపోయిందని ఈ కలుషితమైన సమాజాన్ని శుద్ధి చేయవలసిన బాధ్యత ఈ తరం కవుల పైన ఉన్నదన్నారు. బుల్లెట్టు చెయ్యలేని పని కలం చేస్తుందని పేర్కొన్నారు. సాహిత్యం యొక్క గొప్పతనం స్వాతంత్ర పోరాటం, నిజాం విముక్త పోరాటం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలిసి వచ్చిందన్నారు. సురవరం ప్రతాప రెడ్డి జయంతి ఉత్సవాలు ప్రభుత్వం తరపున జరపడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఆయన పేరు మీద ఉత్తమ పరిశోధకులు కవులకు పురస్కారాలు అందజేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బడే సాబ్, అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి, గంటా మనోహర్ రెడ్డి, డాక్టర్ ఎడ్ల కల్లేష్, పబ్బేటి మల్లికార్జున్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతలో పోలీసులు అప్రమత్తంగా వుండాలి

**● కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**అక్షరవేదం/గోదావరిఖని: మే29:** శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో గురువారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. కమిషనర్ మాట్లాడుతూ .... సుదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్ఫూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గోన్నారు.

# సింగరేణిలో నాణ్యమైన వైద్యం అందించాలి: సిఎండి

**● సింగరేణి వైద్య విభాగానికి ఏటా 400 కోట్ల వ్యయం అయినా సరే అన్ని కేసులను రిఫరల్ కి పంపితే ఇక మన నైపుణ్యత ఏమిటి?**

**● సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించండి**

**● కోవిడ్ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి**

**● అన్ని ఏరియాల వైద్యాధికారుల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్**



**అక్షరవేదం/గోదావరిఖని: మే29:** సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని సింగరేణి వైద్య శాఖ పై ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా 400 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. ఆసుపత్రులను ఆధునికీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి లో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు.కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# బొగ్గు నాణ్యత ప్రమాణాలు పెంచాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**● నూతన గనులను సాధించుకోవడానికి కృషి చేయాలి ● పని సంస్కృతిలో మార్పునకు కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలి.**

**● కోలిండియా, సింగరేణి పై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష**

**● పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్**




**అక్షరవేదం/గోదావరిఖని: మే29:** ఇంధన రంగంలో రానున్న రోజుల్లో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్ కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన గురువారం ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ... బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీ ఎస్డీఎం.సుభాని తదితరులు పాల్గోన్నారు.



# ఈనెల 31న చలో గన్ పార్క్

**- ఆవిర్భావం రోజున ఉద్యమకారుల గుర్తింపు పై ప్రకటన చేయాలి**

**- తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమల కుమారస్వామి**

**అక్షర వేదం/హైదరాబాద్:** తెలంగాణ ఆవిర్భావం రోజున ఉద్యమకారుల గుర్తింపుకై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని కోరుతూ ఈ నెల 31న చలో గన్ పార్క్ చేపడుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమల కుమారస్వామి పేర్కొన్నారు. చలో గన్ పార్క్ కు ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ ఆ తర్వాత ఏర్పడ్డ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకుండా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని పక్కన చేర్చుకొని తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ ప్రభుత్వం గౌరవించకుండా వెనుకకు నెట్టి పడేశారని మండిపడ్డారు. గురువారం వేదిక కార్యాలయం నుండి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. మలిదశ ఉద్యమంలో అనేకమంది ఉద్యమకారులు నిర్బంధాలు చిత్రహింసల గురికావడమే కాకుండా కేసుల పాలై ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను దృష్టిలో ఉంచుకొని ఉద్యమ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి రెండు వేల కోట్ల బడ్జెట్ తో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కై చట్టబద్ధ కమిటీని వేయాలని కోరారు. 250 గజాల స్థలము, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు, పెన్షన్ తో పాటు సంక్షేమ భద్రతను కల్పించి ఉద్యమంలో చితికిపోయిన కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఉద్యమ సమయంలో బనాయించిన అన్ని రకాల కేసులను రద్దు చేయాలని కోరారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డివిజన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, సింగరేణి ఓపెన్ కాస్ట్ లను రద్దుచేసి భూగర్భ గనులను పెంచి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. విభజన హామీ చట్ట ప్రకారం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# హలో బీసీ చలో బిజినేపల్లి

**- మే 31న బిజినేపల్లిలో రిలే నిరాహార దీక్షను బీసీలు విజయవంతం చేయాలి**

**- బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్, మే 29 (అక్షర వేదం) :** ఈనెల 31 తేదీన శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ, బీసీ జన చైతన్య వేదిక, బీసీ కుల సంఘాలు ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరహార దీక్షను బీసీ కులాల ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రిలే నిరహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివార్చక విజయ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్, పూలే ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పచ్చిపాల సుబ్బయ్య, మండల్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ శంకర్ యాదవ్, సదానంద గౌడ్, రాజేందర్, బీసీ కుల సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. రిలే నిరహార దీక్షను బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని చింతకుంట శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# విరాట్‌కు ఏది ఉత్తమమో తెలుసు

## • మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్



టీమ్ఇండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ ప్రకటనతో యావత్ క్రికెట్ ప్రపంచం షాక్‌కు గురైంది. అకస్మాత్తుగా ఎందుకు రిటైర్ అయ్యాడని మాజీలు సైతం ఆశ్చర్యపోయారు. అయితే విరాట్ నిర్ణయం క్రికెట్ ఫ్యాన్స్‌తోపాటు మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ 8ఏళ్ల కూతురు హినయాను కూడా బాధించిందట! అవును, ఈ విషయాన్ని భజ్జీనే స్వయంగా వెల్లడించాడు. ఇటీవల బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన హర్భజన్, విరాట్‌తో జరిగిన సంభాషణను రివీల్ చేశాడు. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం తాను విరాట్ కోహ్లీతో మాట్లాడినట్లు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావు అని కూడా అడిగానని అన్నాడు. అయితే ఇదే విషయంపై తన కూతురూ కూడా మాట్లాడిందట. 'డాడీ, విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడు' అంటూ తనను అడిగిందట. అంతటితో ఆగకుండా, తనే స్వయంగా విరాట్?కు మెసేజ్ చేసిందని భజ్జీ చెప్పాడు.'నేను విరాట్‌ను అడిగాను, ఎందుకిలా చేశావని. అయితే విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడని నా కూతురు హినయ నన్ను ప్రశ్నించింది. అలాగే ఏకంగా విరాట్?కే మెసేజ్ చేసింది. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, నువ్వు ఎందుకు రిటైర్ అయ్యావు?' అని అడిగింది, దీనికి విరాట్ కూడా స్పందించాడు. 'బేటా, ఇట్స్ టైం' అని రిప్లై ఇచ్చాడు. విరాట్?కు ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ పేర్కొన్నాడు.అలాగే టీమ్ఇండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. ఇది సరైన ఎంపికేనని అన్నాడు. కానీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని ఇంగ్లాండ్ పర్యటన యువ భారత్?కు కఠిన సవాల్ విసురుతుందని చెప్పాడు. 'ఇంగ్లాండ్ టూర్? కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్, విరాట్ లేకండా సిరీస్ నెగ్గడం యువ జట్టుకు అంత ఈజీ కాదు. అయితే కొందరికి నేనిచ్చే సలహా ఏంటంటే, పర్యటన ఇంకా ప్రారంభం కాలేదు. అందుకే ఇప్పుడే ఓ అంచనాకు రూకూడదు. ఒకవేళ మ్యాచుల్లో ఓడినా ఫర్వాలేదు. ఎందుకంటే వారు నేర్చుకుంటారు. కానీ గిల్, పంత్ బృందం అద్భుతంగా ఆడుతుందని అనుకుంటున్నా' అని భజ్జీ వ్యాఖ్యానించాడు.

# ధోనీ సరైన మూడ్‌లో లేకపోతే మాట్లాడడానికి ఆలోచిస్తా...

## • ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు



చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌కు చేరడంలో విఫలమైంది. పేలవ ప్రదర్శనతో ఆ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. లీగ్ మధ్యలో లెజెండరీ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ జట్టు పగ్గాలు చేపట్టినా, చెన్నై ఆటతీరు మారలేదు. ఈ క్రమంలో ధోనీ నాయకత్వంపై ఆ జట్టు స్టార్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రీసెంట్?గా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్? పాడ్?కాస్ట్?లో మాట్లాడిన జడ్డూ, ధోనీని తొలిసారి కలిసిన సందర్భం, అతడి కెప్టెన్సీ గురించి కొన్ని విషయాలు షేర్ చేసుకున్నాడు.'ధోనీని నేను 2005లో తొలిసారి చెన్నైలో కలిశాను. అప్పుడు ఛాలెంజర్స్ ట్రోఫీ జరుగుతుంది. అప్పుడు నేను ఫ్లైట్?లో ముంబయి నుంచి వస్తున్నాను. అదే విమానంలో ధోనీ కూడా ఉన్నాడు. అయితే నాది ఎకానమీ క్లాస్, తనది బిజినెస్ క్లాస్. అయితే ధోనీ ఈ విమానంలో ఉన్నాడంటూ అక్కడ అందరూ మాట్లాడుకున్నారు. కానీ నేను అతడిని కలవడానికి సంకోచించాను. ఇప్పటికీ ధోనీ సరైన మూడ్?లో లేకపోతే నేను తనతో మాట్లాడడానికి ఆలోచిస్తాను. అతడు ఏమీ అనడు. కానీ, తాను మాట్లాడే మూడ్?లో లేడని ధోనీ ముఖం చూస్తే తెలిసిపోతుంది'అని జడేజా చెప్పుకొచ్చాడు. అలాగే ధోనీని తొలిసారి కలిసినప్పుడు ఏం జరిగిందో కూడా జడేజా వివరంగా చెప్పాడు. అప్పుడు ధోనీ ఫోన్ పోయిందట. అలా జరగడం వల్ల ధోనీ నుంచి తాను తప్పించుకున్నానని అన్నాడు. 'విమానంలో ధోనీని చూనినప్పుడు, నేను చిన్నవాడిని. అప్పుడు అతడు పొడవైన జుట్టుతో ఉన్నాడు. ఇక ఎయిర్?పోర్ట్?లో దిగాక, మేమంతా ధోనీతో కలిసి హొటల్‌కు వెళ్లాలని మా మేనేజర్ చెప్పాడు. అంతే నాకు కాస్త బెరుకుగా అనిపించింది. నేను ధోనీతో ఎలా వెళ్లాలి అనుకున్నా. ఎంతైనా అతడు ధోనీ అని చాలా ఆలోచించా''కానీ, అదృష్టవశాత్తూ అప్పుడే ధోనీ తన ఫోన్‌ను పారేసుకున్నాడు. దాని కోసం అతడు అక్కడే వెయిట్ చేస్తున్నాడు. అతడిని తప్పించుకొని అక్కడి నుంచి వెళ్లిపోవడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని అనుకున్నా. మరి ఆ సమయంలో నేను ధోనీతో ఏం మాట్లాడాలి? అని ఆలోచించేవాణ్ని' అని జడేజా తొలిసారి ధోనీని కలిసిన సందర్భంగా గురించి చెప్పాడు. నీ తన పర్సనల్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. అతడు పర్సనల్ రికార్డ్స్ కోసం కాదు, జట్టు కోసమే ఆడుతాడు. 'ధోనీ పర్సనర్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. తను సెంచరీ, హాఫ్ సెంచరీల గురించి అస్సలు ఆలోచించడు. ఎల్లప్పుడూ జట్టులోని 10 మంది గురించే ఆలోచిస్తాడు' అని జడ్డూ పేర్కొన్నాడు. కాగా, ధోనీ- జడేజా అటు టీమ్ఇండియా, ఇటు ఐపీఎల్?లో చాలా ఏళ్లపాటు కలిసి ఆడారు. ధోనీ కెప్టెన్సీలో జడేజా టీమ్ఇండియాతో పాటు, చెన్నై జట్టు డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకున్నాడు. ధోనీ కెప్టెన్సీలో చెన్నై ఐదుసార్లు ఛాంపియన్?గా నిలిచింది. కానీ, ఈసారి పేలవ ప్రదర్శన వల్ల లీగ్ దశలోనే నిష్క్రమించింది.

# బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే బౌలింగ్ ఎంచుకున్నా

## • ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి చాలా కఠినంగా కనిపిస్తోంది. పిచ్ పూర్తిగా గడ్డితో కవర్ చేసింది ఉంది. వీలైనంత వరకు ఆరంభ ఓవర్లలోనే ఈ అడ్వాంటేజ్‌ను వాడుకోవడానికి ప్రయత్నిస్తాం. గత మ్యాచ్‌లో ప్రతీ ఒక్కరు 100 శాతం కంటే ఎక్కువ ఎఫర్ట్ పెట్టారు. జితేశ్, సాల్ట్, కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబర్చారు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. నువాన్ తుషారా స్థానంలో హాజెల్ వుడ్ తిరిగొచ్చాడు.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేసేవాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగే చేయాలనుకున్నాం. ఇక్కడి రికార్డ్స్ ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లకే అనుకూలంగా ఉన్నాయి. కాబట్టి మాకు విజయం దక్కుతుందనే ఆశతో ఉన్నాను. ప్రేక్షకుల నుంచి మద్దతు అవసరం. వారి అరుపులు మాకు శక్తినిస్తాయి. మా ఓపెనర్ల ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం. మార్కో జాన్సెన్ స్థానంలో అజ్మతుల్లా ఆడుతున్నాడు.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.తుది జట్లు:పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, కైల్ జేమీసన్ఆర్‌సీబీ: విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటిదార్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ(కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

# ఏంచేసినా పంజాబ్‌ని మాత్రం ఓడించలేరు!

## - మాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు

ముఖ్యమైన క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడేందుకు సిద్ధంగా ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టు, 11 సంవత్సరాల తర్వాత తొలిసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతోంది. ఈ భారీ పోరుకు ముందు పంజాబ్ కింగ్స్ విజయంపై చాలా మంది విశ్లేషకులు విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, ప్రముఖ క్రికెట్ కామెంటేటర్, ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హేడెన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కింగ్స్ జట్టు ప్రస్తుతం అత్యుత్తమ సమన్వయంతో ఆడుతోందని, వారి బ్యాటింగ్, బౌలింగ్ లైనప్స్ రెండూ సమతుల్యంగా ఉండటమే విజయాలకు కారణమని హేడెన్ అభిప్రాయపడ్డాడు. హేడెన్ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియాకు రాసిన కాలమ్‌లో, పంజాబ్ జట్టు ఇప్పుడు ఉత్సాహంతో కాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో క్వాలిఫయర్ మ్యాచ్‌కు అడుగుపెడుతోందని పేర్కొన్నాడు. ముఖ్యంగా ఢిల్లీపై పొందిన గెలుపు, పంజాబ్ సీజన్‌లోని మిగిలిన జట్లతో పోలిస్తే అత్యుత్తమ ప్రదర్శన చూపించిందని హేడెన్ స్పష్టం చేశాడు. "వారి ఓపెనర్లు చాలా ప్రభావవంతంగా ఆడుతున్నారు, బౌలింగ్ యూనిట్ ఫామ్‌లో ఉంది, జట్టు మొత్తం సమర్థవంతంగా ముందుకెళ్తోంది" అంటూ హేడెన్ ప్రశంసలు కురిపించాడు. పంజాబ్‌ను వెనక్కి నెట్టడం నిజంగా చాలా కష్టమని ఆయన అభిప్రాయపడ్డాడు.ఇక శ్రేయస్ అయ్యర్ నాయకత్వాన్ని కూడా హేడెన్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. "శ్రేయస్ జట్టుతో గొప్ప సమన్వయం కలిగి ఉన్నాడు. యువ ఆటగాళ్లను చక్కగా నిర్వహిస్తున్నాడు. అతని నాయకత్వంలో జట్టు మంచి నిర్ణయాలు తీసుకుంటోంది" అని ఆయన అన్నాడు. పంజాబ్ జట్టులోని ఆటగాళ్లు వ్యక్తిగతంగా కూడా అత్యుత్తమ స్థాయిలో ఉన్నారని హేడెన్ అభిప్రాయపడ్డాడు.



# ఎస్ఆర్‌హెచ్ నుంచి 5గురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిరాశాజనకమైన ప్రదర్శన తర్వాత, 2026 మెగా వేలానికి ముందు జట్టులో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పీఎల్ 2025 వేలంలో షమీని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలు, గత సీజన్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా అతను ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా, %ూ=ు% అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. 2025లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. అతను త్వరగా గాయపడటం, అతని పేలవమైన ఫామ్ జట్టుకు భారంగా మారాయి.తీష్ కుమార్ రెడ్డిని రూ. 8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, 2025 సీజన్‌లో మాత్రం నిలకడగా రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అతని అధిక రిటెన్షన్ ధరను పరిగణనలోకి తీసుకుంటే, జట్టు బలోపేతం కోసం నితీష్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అతను 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది.బ్యాట్స్‌మెన్ అభినవ్ మనోహర్‌ను రూ. 3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 2025 సీజన్‌లో 7 మ్యాచ్‌లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యకాలంలో అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. కాబట్టి, సన్‌రైజర్స్ హైదరాబాద్ అతని స్థానంలో మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించే అవకాశం ఉంది.ఈ ఆటగాళ్లను విడుదల చేయడం ద్వారా తమ పర్స్‌ను పెంచుకొని, 2026 మెగా వేలంలో జట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా భారతీయ బౌలర్లు, ఆల్‌రౌండర్లపై దృష్టి సారించే అవకాశం ఉంది.

# శ్రేయస్‌కు తీవ్ర అన్యాయం

## • మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

ఇంగ్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేసిన భారత జట్టుపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కొంతమంది ప్లేయర్లను ఎంపిక చేయకపోవడం, సర్ప్రైజింగ్ గా మరికొంతమందిని ఎంపిక చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఆటగాళ్లను ఇంత ముఖ్యమైన పర్యటనకు ఏ బేస్ పై ఎంపిక చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అటు దేశవాళీల్లోనూ, ఇటు వన్డేల్లో, ఐపీఎల్లో చక్కగా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్ ను పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యకత్ం చేశాడు. అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ బాగా ఆడుతున్నాడని, అలాంటి ఆటగాడిని పక్కన పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. ఇక ఏ గణాంకాలు తీసుకుని శ్రేయస్ ను పక్కన పెట్టారని అడుగుతున్నాడు. అదే సమయంలో జట్టులోకి నూతనంగా ఎంపికైన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ పై చర్చను లెవనెత్తాడు. నిజానికి సుదర్శన్ చాలా మంచి ఆటగాడని, ఐపీఎల్లో సత్తా చాటి ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడని కైఫ్ గుర్తు చేశాడు. కేవలం ఐపీఎల్ ప్రదర్శననే ఇంగ్లాండ్ టూరుకు గీటురాయిగా తీసుకోవద్దని, అతని రెడ్ బాల్ ఫార్మాట్ ప్రదర్శనను కూడా చూడాలని హితవు పలికాడు. ఒకవేళ ఐపీఎల్ ప్రదర్శనే గీటురాయి అనుకుంటే శ్రేయస్ కూడా బాగా రాణించాడని, అటు పంజాబ్ కెప్టెన్ గా వ్యవహరించి, 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్ కు తీసుకొచ్చిన విషయాన్ని స్పష్టం చేశాడు. అసలు సెలెక్టర్లు ఏ బేసిస్ పై ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు ద్వంద్వ వైఖరితో నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టాడు.ఇక 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు క్వాలిఫై అవడంపై పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయస్ అనందం వ్యక్తం చేశాడు.



ముఖ్యంగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తనకు కావాల్సినంత ఫ్రీడమ్ ఇవ్వడంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నాడు. నిర్ణ యాలను సొంతంగా తీసుకునే స్వేచ్ఛను ఇచ్చాడని, దీంతో తను చాలా ఫ్రీగా పని చేశానని పేర్కొన్నాడు. మరోవైపు ఈ సీజన్ లో అదరగొట్టిన పంజాబ్.. 9 విజయాలతో ఓవరాల్ గా 19 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ లో నిలిచింది. దీంతో క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. గురువారం జరిగే క్వాలిఫయర్ 1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ చేరగా.. మరో జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ఎలిమినేటర్ మ్యాచ్ లో భాగంగా ఈనెల 30న ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుండగా, గెలిచిన జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ప్లే ఆఫ్స్ కు చేరిన నాలుగు జట్లలో ముంబై ఇండియన్స్ ఐదుసార్ల చాంపియన్ గా నిలవగా, గుజరాత్ టైటాన్స్ ఒక్కసారి టైటిల్ కొట్టింది. మూడుసార్లు ఆర్సీబీ, ఒక్కసారి పంజాబ్ కింగ్స్ రన్నరప్ తోనే సరిపెట్టు కున్నాయి.





# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

**• ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్**

అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు.పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్ర బృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

# గద్దర్ అవార్డులతో చిత్ర సంస్థల అభినందనలు




**- అవార్డులు దక్కినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నిర్మాణసంస్థలు కృతజ్ఞతలు తెలిపాయి. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇందులో పలు సినిమాలు అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా నిర్మాణసంస్థలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్‌లు పెట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి దర్శక, నిర్మాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ అవార్డుల్లో లక్కీ భాస్కర్ సినిమా హవా చూపింది. ఏకంగా నాలుగు అవార్డులను (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటర్) సొంతం చేసుకుంది. ఇది టీమ్‌కు ఎంతో గర్వకారణమని నిర్మాణసంస్థ పేర్కొంది. ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' అవార్డును సొంతం చేసుకుంది. దీనిపై నిర్మాణసంస్థ వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. చిత్ర బృందాన్ని ప్రోత్సహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఉత్తమ పరిచయ దర్శకుడిగా 'కమిటీ- కుర్రాళ్లు'కు గాను యధువంశీ అవార్డును సొంతం చేసుకున్నారు. వంశీకి అవార్డు ఇచ్చినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెబుతూ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్ పోస్ట్ పెట్టింది. 'కమిటీ- కుర్రాళ్లు టీమ్‌కు ఇదో ఒక మైలురాయి. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా కృతజ్ఞతలు. మా శ్రమను గుర్తించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు. ఈ గుర్తింపు మా గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంది. ఇక 'ఆయ్' సినిమా ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచింది. దీంతో చిత్రబృందం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొంది.

# రామాయణం యాక్షన్ సీన్స్

**• హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్**




భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.




# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

**• నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్**

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెఫరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై మరోసారి సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బడ్డది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్.. అతనికి పోలీసుల నోటీసులు..!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రం మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్ వంటి స్టార్స్ కీలక పాత్రలలో నటిస్తుండడంతో మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయగా, ఎం.మోహన్ బాబు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసారు. ఇక ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే రీసెంట్‌గా 'కన్నప్ప' చిత్రానికి సంబంధించి పలు కీలక సన్నివేశాలు ఉన్న హార్డ్ డిస్క్ మాయం అయినట్లు చిత్రబృందం గుర్తించింది.దాంతో చిత్ర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల పైన కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. తాజాగా ఈ కేసులో కీలకమైన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రెండు రోజులలో దర్యాప్తు అధికారి ఎదుట ఆధారాలతో విచారణకి హాజరు కావాలని పేర్కొన్నారు.మరోవైపు షూటింగ్ జరిగిన ప్రదేశంలో పనిచేసిన సిబ్బందితో పాటు, కీలక వ్యక్తుల నుండి కూడా పూర్తి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే భారీ బడ్జెట్ చిత్రానికి సంబంధించిన ఫుటేజ్ ఎలా ఇలా మిస్సవుతుంది? యూనిట్ భద్రతపై ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోలేదా? అనే ప్రశ్నలు అందరి మదిలో మెదులుతున్నాయి. కాశీ, కాళహస్తి వంటి పవిత్ర క్షేత్రాల్లో షూటింగ్ జరిపిన ఈ సినిమాకు భక్తి, శ్రద్ధతో కూడిన గుణగణాలున్నాయి. అలాంటి ప్రాజెక్ట్‌కు ఈ విఘాతం కలిగినందుకు విష్ణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్ పబ్లిసిటీగా మారినా, చిత్ర యూనిట్‌ని మాత్రం తీవ్రంగా కలిచి వేస్తుంది. జూన్ 27న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# హోంబలే ఫలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

**- అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**




కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు- ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# మౌనికతో పెళ్లి తర్వాత నన్ను ఫస్ట్ సపోర్ట్ చేసింది పవన్ అన్ననే: మనోజ్ కామెంట్స్

చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అనేక ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంటున్నారు. మంచు మనోజ్ పర్సనల్ లైఫ్ చూస్తే ముందుగా ఆయన ప్రణతిను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత ఆమెకి విడాకులు ఇచ్చి భూమా నాగిరెడ్డి కుమార్తె మౌనికని వివాహం చేసుకున్నారు. వారి వివాహంకి సంబంధించి ముందు నుండే ప్రచారాలు జరిగాయి. ఆ ప్రచారాన్నే నిజం చేశారు మనోజ్ దంపతులు.అయితే మౌనికని వివాహం చేసుకున్న తర్వాత మనోజ్ చెన్నైలో కొన్నాళ్లు నివసించాడు. ఆ విషయం గురించి తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.